ధ్యానంతో మానసిక ప్రశాంతత

- మంత్రి జూపల్లి కృష్ణారావు

నందిగామ, జనవరి 10 : ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కన్హా శాంతివనంలో మహర్షి వేదిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పదివేల మందితో బుధవారం నిర్వహించిన వన్స్ ఇన్ ఏ లైఫ్ టైం ఈవెంట్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులతో హాజరై సామూహిక ధ్యానం చేశారు. కార్యక్రమంలో టోనీ నాడర్ (మహరాజా అధిరాజ్ రాజారామ్) న్యూరో సైంటిస్, హెడ్ గ్లోబల్ కంట్రీ ఆఫ్ వరల్డ్ పీస్, డాక్టర్ జోస్ లూయిస్ అల్వారెజ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లు సోకకుండా పంటలు పండించాలి

కుసుమ పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి తులసి తదితరులు

చేవెళ్ల రూరల్, జనవరి 10 : రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి, తెగుళ్లు సోకకుండా పంటలు పండించాలని మండల వ్యవసాయ అధికారి తులసి అన్నారు. మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో బుధవారం పర్యటించి కుసుమ పంటలను పరిశీలించారు. రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. కుసుమ పండించే రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో సాగు చేసి తెగుళ్లు సోకకుండా చర్యలు తీసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఏవో వెంట వ్యవసాయ విస్తరణాధికారి రమేశ్, రైతులు వనం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మొయినాబాద్, జనవరి 10 : ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు ఎవరైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాగమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలాజీ, రాజరాజేశ్వరి, కోరమండల్ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకానాల్లో విక్రయిస్తున్న ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల స్టాక్ వివరాలను పరిశీలించారు. మందులు కొనుగోలు చేసే వారికి బిల్లులను ఇవ్వాలని సూచించారు.

విద్యార్థి దశ కీలకం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

మొయినాబాద్, జనవరి 10 : విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ఆ దశలో చెడుకు దూరంగా ఉంటే సత్ప్రవర్తన కలిగిన వారుగా ఎదుగుతారని షీటీం చేవెళ్ల డివిజన్ ఏఎస్ఐ పద్మ అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థిక, సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు. అపరిచితుల నుంచి అనేక ఫోన్ కాల్స్ వస్తుంటాయని, అలాంటి వారి ఉచ్చులో పడి మోసపోవద్దని చెప్పారు. షీటీం మహిళల భద్రత కోసం పని చేస్తుందని, ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జంగయ్య, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, పుష్ప, షీటీం సభ్యులు మల్లేశ్, రవీందర్, వైధ్యనాథ్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. ఇదిగో సాక్ష్యం!

- కలుషితమవుతున్న మంచినీరు
- మిషన్ భగీరథ పైపులైన్ చుట్టూ చేరిన మురుగు
- మొయినాబాద్‌లో తలెత్తిన సమస్య
- ఆందోళన చెందుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

మొయినాబాద్, జనవరి 10 : మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు గత ప్రభుత్వం రూ.కోట్ల నిధులు వెచ్చించింది. ఈ సురక్షిత నీరు కలుషితమవుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపులైన్ మురుగు నీటిలో ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కలుషితమైన తాగునీరు తాగితే రోగాలు రావా అని ప్రశ్నిస్తున్నారు. మురుగు నీటిలో ఉన్న పైపులైన్ స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు కనిపించడం లేదా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మొయినాబాద్‌లో...

మొయినాబాద్ మండల కేంద్రంలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పక్క నుంచి మిషన్ భగీరథ పథకం సురక్షిత మంచినీళ్ల పైపులైన్ ఉన్నది. ఆ పైపు లైన్ ద్వారా మండలంలోని చాలా గ్రామాలకు మంచినీళ్లు సరఫరా అవుతున్నాయి. మండల కేంద్రంలోని ఏ-1.. కార్ వర్క్స్ వద్ద రోడ్డు చాలా లోతట్టు ప్రాంతం ఉన్నది. గతంలో ఈ ప్రాంతంలో వర్షం నీరు వెళ్లేందుకు కాల్వ ఉండేది. ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సమూదాయాలను నిర్మించారు. దీంతో వర్షం నీరు పోకపోవడంతో పాటు కార్లు వాషింగ్ చేసే నీరు, వ్యాపార సముదాయాల నుంచి వచ్చే మురుగు లోతట్టు ప్రాంతంలో నిలుస్తున్నది. అక్కడే ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ ఎయిర్ వదిలే పైపు చుట్టూ మురుగు నీరు చేరుతున్నది. దీంతో మురుగు వెళ్లేందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో మంచినీళ్లు కలుషితమవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆ నీరు తాగితే రోగాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరద నీటి కాల్వ మూసేశారు..

హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణ సమయంలో సంబంధిత అధికారులు వరద నీరు వెళ్లేందుకు కల్వర్టులు నిర్మించారు. దీంతో వర్షం నీరు సాఫీగా వెళ్లేది. వ్యాపార సముదాయాల నిర్మాణ సమయంలో వర్షం నీరు పొలంలోకి రాకుండా కల్వర్టును మూసివేశారు. దీంతో వర్షం నీరు రోడ్డు మీద నిలిచి కుంటలా మారింది. అక్కడే తాగునీటి పైపులైన్ ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కల్వర్టులను ధ్వంసం చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. స్థానికులు ఎదుర్కొంటున్న

మొయినాబాద్‌లో రోడ్డు పక్కనే మిషన్ భగీరథ పథకం మంచినీటి పైపులైన్ ఎయిర్ పైపు చుట్టూ నిలిచిన మురుగు నీరు

వీ-టీజీ సెట్‌కు దరఖాస్తు చేసుకోండి

ఆమనగల్లు, జనవరి 10 : గురుకుల పాఠశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇతర వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబరు 184254 5678కు సంప్రదించాలని పేర్కొన్నారు.

స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా రాము

ఆమనగల్లు, జనవరి 10 : స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కాసోజు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో అధ్యక్షుడు పోలోజు బ్రహ్మం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసోజు రాము, ప్రధాన కార్యదర్శిగా చింతోజు రవికిరణ్, కోశాధికారిగా కాసోజు జగదీశ్వరాచారి, ఉపాధ్యక్షుడిగా చింతోజు వివేకనందాచారి, సహాయ కార్యదర్శులుగా దార్ల కిరణ్, రామచారి, గౌరవ అధ్యక్షుడిగా పోలోజు బ్రహ్మంలను ఎన్నుకున్నారు. తదనంతరం నూతన కమిటీని సన్మానించారు.

ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, జనవరి10 : అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేసి ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన ప్రజా పరిపాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, నాయకులు జంగ నర్సింహ, కావలి కృష్ణ, కట్ల సురేందర్, శేఖర్, అంతయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీపీ ప్రియాంకగౌడ్

రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు

షాద్‌నగర్ : ధాన్యం క్రయ, విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వొద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్కెట్‌శాఖ అధికారులు, వ్యాపారులకు సూచించారు. బుధవారం షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్‌శాఖ అధికారులు, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు స్వేచ్ఛపూరిత వాతావరణంలో అమ్ముకునే విధంగా ఉండాలని, అధికారులు, వ్యాపారులు రైతుల పక్షాన నిలబడి వారికి మద్దతు ధర అందేలా శ్రద్ధ చూపాలని సూచించారు. రైతులకు సంబంధించిన ఎలాంటి సమస్యలనైనా తక్షణమే తమ దృష్టికి తేవాలన్నారు. మార్కెట్‌యార్డులో నెలకొన్న పలు సమస్యలను వ్యాపారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో వ్యాపారులు ప్రకాశ్, పెంటయ్య, మల్లేశ్, జగదీశ్, సాయిశ్వర్‌రెడ్డి, నవీన్, వెంకటేశ్, చెన్నారెడ్డి, గోపినాథ్, అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సమస్య లేకుండా చూడాలి

నియోజకవర్గంలో సామాన్య ప్రజలకు అవసరమయ్యే వంట గ్యాస్ సమస్య లేకుండా సంబంధిత శాఖ అధికారులు, పలు ఏజెన్సీల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో గ్యాస్ కొరత ఉందని పలువురు ఆయన దృష్టికి తేవడంతో నేరుగా గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ ఉన్నందున సహజంగానే గ్యాస్ వినియోగం పెరుగుతుందని, డిమాండ్‌కు తగిన సప్లయ్ ఉండాలని సూచించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం

షాబాద్, జనవరి 10: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్, డైనింగ్ హాల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాలల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, ఎంపీటీసీ వనిత, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్, సునీత, ఉపాధ్యాయులు సుశీల, జంగయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

సర్దార్‌నగర్‌లో ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్డును పరిశీలిస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడో?

- మొయినాబాద్‌లో పెరుతుగున్న సమస్య
- ఇబ్బందుల్లో వాహనదారులు

మొయినాబాద్, జనవరి 10 : మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతున్నది. మొయినాబాద్‌కు వివిధ పనుల నిమిత్తం నిత్యం వాహనదారులు, ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీంతో ట్రాఫిక్ సమస్య ప్రయాణికులకు తలనొప్పిగా మారింది. షాపులకు వెళ్లే ప్రజలు వాహనాలను రోడ్లపైనే నిలపడంతో ఇబ్బందులు ఎదురవుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మండల కేంద్రంలో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పక్కనే దుకాణ సముదాయాలను నిర్మించారు. ఆ దుకాణాలకు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డు మీదనే పార్కింగ్ చేస్తున్నారు. రోడ్డుకు ఆనుకుని, యూటర్న్ వద్ద టీ స్టాల్ ఏర్పాటు చేయడంతో వాహనదారుల రద్దీతో అక్కడ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యూటర్న్ తీసుకోవడానికి పలు ఇబ్బందులు పడుతుండడంతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైన స్పందించి సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

షాబాద్, జనవరి 10: మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రశాంతిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని చెప్పారు. సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

బీఎంఎస్ చట్టాన్ని రద్దు చేయాలని ఆందోళన

అబ్దుల్లాపూర్‌మెట్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న డ్రైవర్లు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 10 : భారతీయ న్యాయ సంహిత బీఎంఎస్ 106, 1, 2, చట్టాన్ని రద్దు చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం చౌరస్తాల్లో ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డ్రైవర్లు రాస్తారోకో చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కార్యదర్శులు అజయ్‌బాబు, రుద్రకుమార్‌ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది డిసెంబర్ 21న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రతిపక్షాలను బయటకు పంపించి చట్టాల్లో మార్పు చేసిందన్నారు. నాలుగు రోజుల తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టాన్ని అమలు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ చట్టం ద్వారా ప్రతి డ్రైవర్‌కు అన్యాయం జరుగుతుందన్నారు. వాహనదారులకు ప్రమాదకరంగా ఉన్న ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న సీఐ మన్మోహన్ యాదవ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని రాస్తారోకో చేస్తున్న అజయ్‌బాబు, శ్రీకాంత్, నర్సింహతో పాటు 40మంది డ్రైవర్లను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ అబ్దుల్లాపూర్‌మెట్ కన్వీనర్ నర్సింహ, ప్రభాకర్, ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాములు, నాయకులు వీరయ్య, శ్రీశైలం, శంకర్, జహంగీర్, అబ్దుల్, రహీం, షరీఫ్, రఫీక్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద పుస్తకాల అందజేత

షాద్‌నగర్‌టౌన్, జనవరి 10: ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం స్వామి వివేకానందుడి జీవిత సందేశంతో కూడిన పుస్తకాలను పంపిణీ చేసినట్లు సంస్థ పీఆర్‌వో శ్రీను తెలిపారు. స్వామి వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీతాధామన్‌రెడ్డి సహకారంతో సుమారు 50వేల మందికి పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహనీయులు స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

షాబాద్, జనవరి 10: బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని సర్దార్‌నగర్ సర్పంచ్ మునగపాటి స్వరూప అన్నారు. బుధవారం సర్దార్‌నగర్ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.50లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బంగ్రంపల్లి వనిత, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇందిర, మాజీ సర్పంచ్ నర్సింహులు, వార్డుసభ్యులు నర్సింహులు, కృష్ణ, గణేశ్, ఖలీల్, నరేశ్, విజయలక్ష్మి, రమేశ్, ఘనీ, బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్‌గుప్తా, రఘు, ప్రదీప్, హరీశ్, శశాంక్‌రెడ్డి, చంద్రశేఖర్, సర్వేశ్వర్ పాల్గొన్నారు.

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వరూప తదితరులు

అయోధ్య అక్షింతలు పంపిణీ

చేవెళ్ల రూరల్, జనవరి 10 : ప్రతి ఇంటికీ అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు ఈర్లపల్లి సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో రాముడి అక్షింతలకు బుధవారం ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రభాకర్ తదితరులు

శంకర్‌పల్లి, జనవరి 10 : గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని లక్ష్మారెడ్డి గూడ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మారెడ్డి గూడ గ్రామంలో రూ.3 లక్షల మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వ్ స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం

వీల్ చైర్లు, దుప్పట్లు, బస్‌పాసులు అందజేస్తున్న సీఐ శివప్రసాద్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, జనవరి 10 : దివ్యాంగుల సంక్షేమానికి సర్వ్ స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సీఐ శివప్రసాద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సహకారంతో సర్వ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపాలని పేర్కొన్నారు. అనంతరం సర్వ్ సంస్థ నిర్వాహకులు దివ్యాంగులకు వీల్ చైర్లు, వాకింగ్ ఫ్రేమ్స్, కుట్టు మిషన్లు, నోట్‌బుక్స్, దుప్పట్లు, బస్ పాసులు అందజేశారు. కార్యక్రమంలో సర్వ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్‌కుమార్, సంస్థ అధ్యక్షురాలు మీనాక్షి, సభ్యులు సారా, ధనలక్ష్మి, ప్రమీల, సురేశ్, దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్‌జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన

షాబాద్, జనవరి 10: మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలోని క్రీడ ప్రాంగణంలో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్స్ నిర్మాణం పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. జిమ్, వాకింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మల్లేశ్, విష్ణు, వెంకటయ్య, కృష్ణ తదితరులున్నారు.

PUBLIC NOTICE

I.The Notice is hereby given to General Public that our client is intending to purchase All that open Plot No. 20 &21/p admeasuring 600 Sq. Yards in Survey Nos 609, 610, 615/4, 689, 746,747,750 to 753 & 766 of New Shamshabad HUDA Colony, Shamshabad, Ward & Block No.21 Shamshabad Village & Mandal, Ranga Reddy District, under registration with the Sub-Registration, Shamshabad-the State of Telangana. bounded by: **Plot No. 20** , North: Plot No. 33,South: Road, East: Plot No.19 & 18 part,West: Plot No. 21, **Plot No. 21/Part,** North: Plot No. 32, South: Road, East: Plot No. 20,West: Plot No. 21/part

II. All that open Plot No.21/p& 22/p admeasuring 300 Sq yards in Survey Nos 609, 610, 615/4,689,746,747,750 to 753 & 766 of New Shamshabad HUDA Colony, Shamshabad, Ward & Block No.21 Shamshabad Village & Mandal, Ranga Reddy District, under registration with the Sub-Registration, Shamshabad - the State of Telangana. bounded by:**Plot No. 21/P & 22/P,** North: Plot No. 31 &32,South: Road, East: Plot No. 21/Part, West: Plot No. 22/P from **Smt. Renu Goel**. Any person having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.

Sd/- Praveen Kumar Jain, Advocate
H.No: 14-1-18, Near Police Station
Mangalhat. Hyderabad-500006.
Cell: 9851609064

స్వపరిపాలన దినోత్సవం

ఆమనగల్లు, జనవరి 10 : పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్‌గా వి. సునీత, డీఈవోగా డి. స్పందన, ఎంఈవోగా ఎం. శిరీష, స్పెషల్ ఆఫీసర్‌గా నిఖిత, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో పద్మజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.